# మన్ కీ బాత్

వాల్ 12



# MANN KI BAAT
## VOL.12


**Authors**
Sarda Mohan and Tanushree Banerji

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha

**Colourists**
Prakash Sivan, M.P. Rageeven and Prajeesh V. P.

**Layout Artist**
Akshay Khadilkar



**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

**TELUGU**

ISBN – 978-93-6127-562-3

Amar Chitra Katha Pvt. Ltd, March 2024



© Ministry of Culture, Govt of India, March 2024
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.



ప్రియమైన పిల్లల్లారా,

కష్టాలు అందరికీ వస్తాయి. ఏది ఏమైనా, మీ జీవితాన్ని నిర్ణయించేది ఆ కష్టాలు కాదు, ఆ కష్టాలకు మీరు స్పందించే విధానం. కష్టకాలం అనేది మీ భయాలను గెలిచి, మీరు మీ జీవితంలో శిఖరాలను చేరుకోవడానికి గొప్ప అవకాశం.

మిలిటెంట్ దాడిలో కాశ్మీర్‌కు చెందిన జావేద్ అహ్మద్ తక్ వెన్నెముకకు గాయమైంది. తన అదృష్టాన్ని తిట్టుకోకుండా, అతను వికలాంగ పిల్లల విద్యకు ఛాంపియన్ అయ్యాడు.

లాంగ్ జంప్ అథ్లెట్ మురళీ శ్రీశంకర్ విజేతగా నిలిచేందుకు అనారోగ్యంతో పోరాడారు.



నేను చేయగలనన్న పట్టుదల బహుశా అడ్డంకులను ఎదుర్కొనే గొప్ప బలంగా ఉంటుంది. ప్రపంచ ప్రఖ్యాత బాక్సర్ అవ్వబోతున్న సామాన్య కుటుంబానికి చెందిన సెక్యూరిటీ గార్డు కొడుకు ఆకాష్ గూర్ఖా విషయమే తీసుకోండి.

ఈ కథలు మనుషుల ఆత్మస్థైర్యం మీద మీ నమ్మకాన్ని బలపరుస్తాయని మరియు కొన్నిసార్లు సవాలు మరియు అవకాశానికి మధ్య వ్యత్యాసం కేవలం మనం దాన్ని చూసే విధానమే అని మీకు నేర్పుతుందని నేను ఆశిస్తున్నాను.



# కంటెంట్స్


| | | |
|---|---|---|
| 1 | ఆకాష్ రమేష్ గూర్ఖా | 3 |
| 2 | అతుల్ పటిదార్ | 5 |
| 3 | క్టర్ సపన్ కుమార్ పత్రలేఖ్ | 8 |
| 4 | జావేద్ అహ్మద్ తక్ | 11 |
| 5 | ఎం. యోగనాథన్ | 14 |
| 6 | మురళీ శ్రీశంకర్ | 17 |
| 7 | పుణ్యం పూంకావనం | 20 |
| 8 | రామ్ కుమార్ జోషి | 23 |
| 9 | సాయిఖోమ్ సుర్చంద్ర సింగ్ | 26 |
| 10 | సంతోష్ సింగ్ నేగి | 28 |
| 11 | మార్పు కోసం యువత | 30 |

# ఆకాష్ రమేష్ గూర్ఖా


బడిలో స్పోర్ట్స్ పీరియడ్.
నువ్వు చాలా వేగంగా పరుగెడతావ్ పూజా.
నేను పెద్దయ్యాక భారతదేశానికి రన్నర్‌గా ప్రాతినిధ్యం వహించాలనుకుంటున్నాను.
చాలా గొప్ప లక్ష్యం, పూజా! భారతదేశం గర్వపడేలా చేసిన క్రీడాకారుడు ఆకాష్ గూర్ఖా గురించి నేను మీకు చెప్తాను.
ఆకాష్ తండ్రి రమేష్ గూర్ఖా పూణేలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అతను 21 సంవత్సరాల క్రితం నేపాల్ నుండి భారతదేశానికి వచ్చాడు మరియు ఇల్లు గడవడమే ఇబ్బందిగా ఉన్న పరిస్థితి.
మన ఇద్దరు కొడుకులు నా కంటే మెరుగైన జీవితాన్ని గడపాలని అనుకుంటున్నాను.
అవును, మన పిల్లలు చాలా తెలివైనవారు, వాళ్ళు ఖచ్చితంగా విజయాన్ని సాధిస్తారు.
నలుగురితో కూడిన ఆ కుటుంబం ఒక చిన్న పార్కింగ్ షెడ్‌లో ఉండేది. ఆకాష్ తన బాల్యాన్ని సమీపంలోని పార్కుల్లో ఆడుకుంటూ గడిపాడు. ఒక రోజు -
ఈ బాక్సింగ్ టోర్నీ ఆసక్తికరంగా అనిపిస్తోంది. నేను కూడా చేరాలనుకుంటున్నాను!
ఆకాష్ టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడాడు మరియు ఆ ఆటతో అతని ప్రయాణం అప్పుడే మొదలయింది.


ఆ సమయంలో ఉమేష్ జగ్దాలే అనే ఒక బాక్సింగ్ కోచ్, ఆకాష్ తన మిత్రులతో ప్రాక్టీస్ చేయడం గమనించారు.
ఈ అబ్బాయికి మంచి రిఫ్లెక్సెస్ ఉన్నాయి. అతనిలో సహజమైన ప్రతిభ ఉంది.
కోచ్ ఆకాష్ తల్లిదండ్రులతో మాట్లాడాడు, వారు దానికి సహకరించారు. అతను 2010లో మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో ఆకాష్‌కు శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టాడు.
ఏ ఆటలోనైనా ఏకాగ్రత మరియు క్రమశిక్షణ అవసరం. నువ్వు రాణించాలంటే, కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి
తప్పకుండా సర్, నేను బాగా కష్టపడతాను.
అతని కోచ్ మార్గదర్శకత్వంలో మరియు అతని తల్లిదండ్రుల సహకారంతో, ఆకాష్ తను ప్రతిభావంతుడు అవ్వడానికి చాలా కష్టపడ్డాడు. కొంతకాలానికి, అతను ప్రొఫెషనల్ పోటీల్లోపాల్గొనడం మొదలుపెట్టాడు.
అతను 2017 జూనియర్ నేషనల్స్‌లో రజత పతకాన్ని మరియు 2018 ఖేలో ఇండియా పోటీలో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. కొంతకాలానికి -
నాన్నా నాకు ఆర్మీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చోటు దక్కింది.
శుభ వార్త చెప్పావ్! ఇప్పుడు నీకు మెరుగైన సౌకర్యాలు మరియు శిక్షకులు కూడా అందుబాటులో ఉంటారు.
ఇప్పుడు నిన్ను ఏదీ ఆపలేదు నాన్నా.
అప్పటి నుండి, ఆకాష్ జాతీయ మరియు అంతర్జాతీయ పోటీలలో అనేక ప్రశంసలను గెలుచుకొని, భారతదేశాన్ని గర్వించేలా చేశాడు మరియు మరిన్ని విజయాల కోసం శిక్షణ పొందాడు.
ప్రధాని మోదీ కూడా ఆకాష్ సంకల్పం మరియు విజయం గురించి రేడియో షో మన్ కీ బాత్‌లో ప్రశంసించారు.

# అతుల్ పటిదార్



వ్యాపారస్తులు ఎప్పుడూ వాళ్ళ సొంత లాభాల గురించి ఆలోచిస్తారు, వారు ప్రజలకు ఎప్పటికీ సహాయం చేయలేరు.
అది నిజం కాదు చరణ్. అసలైన వ్యాపారవేత్తలు ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. అతుల్ పాటిదార్ గురించి నేను మీకు చెప్తాను, అతను రైతులతో నిండి ఉన్న గ్రామంలో పెరిగాడు మరియు తరువాత వారికి సహాయం చేయడానికి వ్యవసాయ వస్తువులు మరియు పరికరాలను డెలివరీ చేయడానికి ఒక దుకాణాన్ని ఏర్పాటు చేశాడు.
అతుల్ పటిదార్ మధ్యప్రదేశ్‌లోని బర్వానీలో పెరిగాడు.
వాడిని ఇంగ్లీషు స్కూల్ కి ఎందుకు పంపిస్తున్నారు? వ్యవసాయం చేయడానికి వాడు ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిన అవసరం లేదు.
కానీ అతుల్ తల్లిదండ్రులు తనని బాగా చదివించాలనుకున్నారు.
ఒక రోజు -
నేను వ్యవసాయం వదిలేసి టౌనులో ఏదైనా ఉద్యోగం చూసుకుందాం అనుకుంటున్నా. సహాయం మరియు తక్కువ ధరలో సాధనాలు దొరకడం, రెండూ కష్టమైనవే.
నేను పెద్దయ్యాక, ప్రతి రైతుకు ఉపయోగపడే పనులు చేస్తాను.
అతుల్ తన తల్లిదండ్రులను గర్వపడేలా చేశాడు. కెనడాలోని ఒక యూనివర్సిటీ కోసం ఒక ఇంటర్వ్యూలో -
మీరు టెక్నాలజీని చదవాలని ఎందుకు నిర్ణయించుకున్నారు?
నా దేశంలోని రైతులకు సహాయం చేయడానికి నేను నేర్చుకున్న వాటిని ఉపయోగించాలనుకుంటున్నాను. టెక్నాలజీ వారి జీవితాలను సులభం చేస్తుంది.
అతుల్ నాలుగు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు పూర్తి చేశాడు. 2017లో, కెనడాలో పనిచేస్తున్నప్పుడు, అతుల్ భారతీయ రైతులకు సహాయపడే స్టార్టప్ ఆలోచనను ప్రతిపాదించాడు.
ఇది పని చేస్తుందని ఎందుకు అనుకుంటున్నావు?
ఆ ఐడియాని మా ఊరిలో టెస్ట్ చేసి చూస్తాను. త్వరలోనే అది మనకు తెలుస్తుంది.


వారి సవాళ్లను అర్థం చేసుకోవడానికి అతుల్ మరియు అతని టీమ్ బర్వానీలో 6,000 మంది రైతులతో గడిపారు. దాని తర్వాత -
ఫార్మ్‌కార్ట్‌ని పరిచయం చేయడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. ఇది ఆన్‌లైన్ వ్యవసాయ సూపర్‌స్టోర్, ఇక్కడ మీరు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఆర్డర్ చేయవచ్చు మరియు వ్యవసాయ చిట్కాలను కూడా పొందవచ్చు.
అతుల్ ప్రకటనకు అతని గ్రామంలో మిశ్రమ స్పందన వచ్చింది.
మాకు టెక్నాలజీ గురించి ఏమీ తెలీదు. మాలో చాలా మంది చదువుకోలేదు కూడా.
ఫార్మ్‌కార్ట్‌లో రిజిస్టర్ చేసుకోవడానికి మా టీమ్ మీకు సహాయం చేస్తుంది. మీకు కావాల్సింది కనిపించినప్పుడు, దాని పక్కన ఉన్న బాక్సును క్లిక్ చేయండి. అది చాలా ఈజీ.
రిజిస్ట్రేషన్ సమయంలో -
మీరు మా వివరాలను దుర్వినియోగం చేయరని మాకు ఎలా తెలుస్తుంది?
మీరు మాత్రమే ఉపయోగించగల ప్రత్యేక గుర్తింపు కోడ్ ఇవ్వబడుతుంది. మీ సమాచారం అంతా అక్కడ స్టోర్ చేయబడుతుంది.
అతుల్ అన్నా, మా వస్తువులు మాకు ఎంత తొందరగా వస్తాయి? మేము వాటిని ఎక్కడికి వెళ్లి తెచ్చుకోవాలి?
మీరు ఒక బటన్ క్లిక్‌తో ఆన్‌లైన్‌లో చాలా సులభంగా షాపింగ్ చేయవచ్చు, మరియు పేమెంట్ చేయవచ్చు. ఆర్డర్ చేసిన 36 గంటలలోపు వస్తువులు అన్నీ మీ ఇంటికి డెలివరీ చేయబడతాయి.
నా ఫీల్డ్‌కి అవసరమైనవన్నీ కొనడానికి మార్కెట్‌లో రోజంతా గడపాల్సిన అవసరం లేదు, పైగా అంత డబ్బు పట్టుకొని తిరగాల్సిన అవసరం లేదు.
అవును, మీరు మార్కెట్ ధరల కంటే తక్కువ ధరలకు సులభంగా మరియు రిస్క్ లేకుండా షాపింగ్ చేయవచ్చు.
మొదటి ఫార్మ్‌కార్ట్ డిజిటల్ స్టోర్ సమీపంలోని ప్రాంతాలకు సేవలందిస్తూ అధిక డిమాండ్‌ను తీర్చడానికి బర్వానీలో ప్రారంభించబడింది.



ఫార్మ్‌కార్ట్ డెలివరీ మోడల్‌ను కూడా ప్రవేశపెట్టింది, ఇది రవాణా ఖర్చులను ఆదా చేయడం మరియు స్థానిక ఉద్యోగాలను సృష్టించడంలో సహాయపడింది.
కమ్యూనిటీలోని ఎవరైనా ఫార్మ్‌కార్ట్ వస్తువులను డెలివరీ చేయవచ్చనేది నిజమేనా?
అవును, ఫార్మ్‌కార్ట్‌లో రిజిస్టర్ చేసుకోండి మరియు కలెక్ట్ చేసుకొని డెలివరీ చేయడానికి మీ ఐడీని చూపండి.
ఫార్మ్‌కార్ట్ రైతులకు పంట నాణ్యతను మెరుగుపరచడానికి మరియు లాభాలను పెంచడానికి సహాయం చేయడానికి అగ్రి నిదాన్ అనే కన్సల్టెన్సీ సేవను కూడా అందించింది.
వేలాది మంది రైతులు వారి సేవల నుండి లబ్ది పొందడం ప్రారంభించారు మరియు ఫార్మ్‌కార్ట్ 2018లో టాప్ 50 గ్లోబల్ ఇన్నోవేటివ్ స్టార్టప్‌లలో ఒకటిగా ఎంపికైంది.
ఫార్మ్‌కార్ట్ షాపింగ్, డెలివరీ మరియు కన్సల్టింగ్ అన్నింటినీ ఒకే చోటికి చేర్చింది ! మేము రైతులను ఇంటర్నెట్‌ని ఉపయోగించమని మరియు వ్యాపార యజమానుల లాగా ఆలోచించమని ప్రోత్సహిస్తున్నాము
TOP 50 GLOBA INNOVATIVE START IN 2018
కోవిడ్-19 సమయంలో, 1,000 వస్తువులు ఇప్పటికే ఫార్మ్‌కార్ట్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లో లిస్ట్ చేయబడ్డాయి. లాక్ డౌన్ సమయంలో -
మారుమూల ప్రాంతాల రైతులకు కూడా దగ్గరయ్యేలా మన సేవలను విస్తరించాలి. లాక్‌డౌన్‌లు వాళ్ళ వ్యవసాయానికి అంతరాయం కలిగించకూడదు.
అక్టోబర్ 2020లో, దీన్ని తన రేడియో షో మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ ప్రశంసించారు.
2021లో -
అన్నా, ఫార్మ్‌కార్ట్ వల్ల, మేము మాకు అవసరమైన వస్తువులను సమయానికి పొందుతున్నాము కానీ వ్యవసాయ పరికరాలను పొందడం చాలా కష్టం. వాటి ఖరీదు చాలా ఎక్కువ, మేము వాటిని భరించలేము.
మీరు మా రెంట్4ఫార్మ్ సేవలను ఎందుకు ప్రయత్నించకూడదు? మీరు వ్యవసాయ పరికరాలను అద్దెకు తీసుకోవచ్చు. అలానే, ఎక్కువ పరికరాలు ఉన్నవారు మా ప్లాట్‌ఫారమ్‌లో వాటిని లిస్ట్ చేయడం ద్వారా సంపాదించవచ్చు.
ఫార్మ్‌కార్ట్‌లో 102 మంది బృందం ఉంది. భారతదేశంలోని రైతులు నిరంతరం ఎదగడానికి మేము కృషి చేస్తూ ఉంటాము.
ఫార్మ్‌కార్ట్ మధ్యప్రదేశ్ అంతటా దాదాపు 2,000 స్థానాలను ఉంది మరియు 1,00,000 కంటే ఎక్కువ మంది రైతులకు సేవలు అందిస్తోంది.

# డాక్టర్ సపన్ కుమార్ పత్రలేఖ్




కానీ మన స్కూల్లో 290 మంది పిల్లలు ఉన్నారు, మనం నలుగురు టీచర్లమే ఉన్నాం సార్. ఎలా మ్యానేజ్ చేయగలం?
50 నుండి 70 మంది విద్యార్థులు ఉండే క్లాసులకు గ్రామంలో నాలుగు పాయింట్లను ఏర్పాటు చేద్దాం. మనలో ప్రతి ఒక్కరూ ఒక క్లాస్ పాయింట్‌ని చూసుకుందాము.
తరువాత సపాన్ గ్రామస్తులందరినీ ఒక చోట చేర్చినప్పుడు -
గోడలకు రంగులు వేయడంలో మరియు వాటిని బ్లాక్‌బోర్డ్‌లుగా మార్చడంలో మాకు మీ సహాయం కావాలి.
మేము మన పిల్లల చదువుకు మద్దతు ఇవ్వడానికి ఇక్కడికి వచ్చాము.
మట్టి, ఆవు పేడ, బూడిద, తడిపిన బియ్యంపిండిని ఉపయోగించి బ్లాక్‌బోర్డ్‌లను తయారు చేశారు. కొంతకాలానికి -
మనకు చాక్ ఇంకా డస్టర్ కూడా కావాలి కదా?
వాటినీ మనమే తయారుచేద్దాం. మనకు కూర్చోడానికి చాపలు కూడా కావాలి, నేల చాలా గట్టిగా ఉంది.
గోడలు, లైట్ స్తంభాలపై హిందీ, ఇంగ్లీషు, సంతాలి భాషల్లోని అక్షరాలతో, పదాలతో రంగులు వేస్తున్నారు.
ఇప్పుడు మన ఊరు మొత్తం ఒక పెద్ద స్కూల్.
వెళ్లి గోడలపై వర్ణమాలలోని అక్షరాలను గీద్దాం.
పిల్లలు పెయింట్ చేసిన గోడలపై నుండి చదువుకోవడం మొదలుపెట్టారు.
2 बार
EYE-आंख
FISH
OWL
NEST
MANGO
గోడ మీద ఉన్న నా మ్యాథ్స్ ప్రాబ్లెమ్ ని చూడు!
నాకిక్కడ చదువుకోవడం ఇష్టం. ఇక్కడైతే ఆడుకుంటూ చదువుకోవచ్చు.
5+3=8
6+4=10




*గ్రామీణ శిశు సంరక్షణ కేంద్రం

# జావేద్ అహ్మద్ తక్




*బ్యాచులర్ ఆఫ్ సైన్స్

^కాశ్మీర్‌లోని ఒక నగరం


ఉగ్రవాదులు వెళ్లిపోగానే జావేద్‌ను ఆస్పత్రికి తరలించారు.
తుపాకీ కాల్పుల్లో అతని వెన్నుపాము, ప్యాంక్రియాస్, మూత్రపిండాలు మరియు ప్రేగులకు గాయమైంది. అతని పరిస్థితి విషమంగా ఉంది.
జావేద్ ఆసుపత్రిలో దాదాపు ఒక సంవత్సరం గడిపాడు కానీ ఇక నడవలేకపోయాడు.
అయితే నేను ఇక నుండి ఈ విధంగా కదులుతాను.
ఆ తర్వాత రెండేళ్లు, జావేద్ తన ఇంటికే పరిమితమవడంతో, నిరాశ మరియు నిస్పృహకి గురయ్యాడు. ఒక రోజు -
అమ్మి, పిల్లలు ఆడుకోవడం వినిపిస్తోంది. వాళ్ళు స్కూలుకు వెళ్ళలేదా?
చాలా పేద కుటుంబాలు వాళ్ళవి. వాళ్ళని బడికి పంపే స్థోమత వాళ్ళ తల్లిదండ్రులకు లేదు. వారి సమయాన్ని అలా గడుపుతున్నారు అంతే.
జావేద్‌కి తను వెతుకుతున్న లక్ష్యం దొరికింది. కొన్ని రోజుల తరువాత -
ఈ రోజు నుండి మనం మ్యాథ్స్, సైన్స్ ఇంకా ప్రపంచం గురించి అన్నీ నేర్చుకుందాం. ఒక సరదా పాటతో మొదలుపెడదాం.
తను పిల్లల కోసం బుక్ బ్యాంక్ కూడా ప్రారంభించాడు.
ఆ విషయం వ్యాపించడంతో, ఇరుగుపొరుగు నుండి మరింత మంది పిల్లలు అతని వద్దకు ట్యూషన్లకు రావడం ప్రారంభించారు.
సార్, ఇద్దరు కొత్త అబ్బాయిలు చదువుకోవడానికి వచ్చారు.
అంగవైకల్యం పిల్లలు ఎప్పుడూ నా దగ్గరకు ఎందుకు రారో లేదా చుట్టూ ఆడుకుంటూ ఎందుకు కనిపించరో అర్థంకాదు. నేను కనుక్కుంటాను.
మరికొంతమందితో కలిసి జావేద్ వికలాంగ పిల్లల కోసం ఆరు గ్రామాల్లో సర్వే చేశారు.













*నాన్-గవర్నమెంట్ ఆర్గనైజేషన్

# ఎం. యోగనాథన్




*తమిళనాడులోని నీలగిరి పర్వతాల పరిధిలో ఉన్న జిల్లా


మరిముత్తుకు 13 సంవత్సరాలు ఉన్నప్పుడు -
ఏం చేస్తున్నావ్?
మొక్క నాటుతున్నాను. నేను మన కొండలు ఎప్పుడూ పచ్చగా ఉండేలా చూసుకుంటాను.
అడవులు పెంచడంలో అది కేవలం తన మొదటి అడుగు మాత్రమే.
మరిముత్తు పెరిగి పెద్దయ్యాక కోయంబత్తూరులోని తమిళనాడు స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో బస్ కండక్టర్‌గా ఉద్యోగంలో చేరాడు.
ఈ మొక్క ఒక బహుమతి, తీసుకోండి. దయచేసి దానిని నాటి, జాగ్రత్తగా చూసుకోండి.
అతని నుండి చాలా మంది ప్రయాణికులు మొక్కలు బహుమతిగా అందుకున్నారు.
సంవత్సరాలు గడిచే కొద్దీ, మొక్కలు పంచడం మరియు నాటడం మాత్రమే సరిపోదని తనకి అనిపించింది.
యువత మొక్కలు నాటాలని, సంరక్షించుకోవడంలో శ్రద్ధ వహించాలన్నాడు. పాఠశాలలు మరియు కళాశాలలలో డ్రైవ్‌లను నిర్వహించడం ద్వారా నేను దాన్ని మొదలుపెడతాను. నాకు ప్రతి వారం సెలవు రోజైన సోమవారం నేను దీన్ని చేయగలను
కొంతకాలానికి -
మీరందరూ ఒక మొక్కను నాటవచ్చు, దానికి మీ పేరు పెడతాము. దయచేసి మీరు వాటికి క్రమం తప్పకుండా నీరు పోసేలా చూసుకోండి, అలాగే దానిని మీ స్వంత తోబుట్టువులా చూసుకోండి.
వావ్! నా పేరుతో ఒక చెట్టు. చాలా ఎక్సయిటింగ్ గా ఉంది.




* తమిళంలో పర్యావరణ యోధుడు

# మురళీ శ్రీశంకర్


ఎందుకు బాధపడుతున్నావ్ ఇక్బాల్?
నేను సైన్స్ పోటీకి రెండు మార్కులతో అర్హత కోల్పోయాను. ఇప్పుడు నేను మళ్లీ ప్రయత్నించడానికి మరో సంవత్సరం వేచి ఉండాలి.


దాన్ని వృథా అయిన సమయంలా చూడకు ఇక్బాల్. ఒక సంవత్సరంలో నువ్వు బాగా సిద్ధం కావచ్చు. అనారోగ్యం కారణంగా అవకాశాన్ని కోల్పోయిన శ్రీశంకర్ అనే అథ్లెట్, ఎలా తిరిగి వచ్చి రాణించాడో చెబుతాను.


మురళి శ్రీశంకర్ 27 మార్చి, 1999న కేరళలోని పాలక్కాడ్‌లో ఎస్. మురళి మరియు కే.ఎస్ బిజిమోల్ దంపతులకు జన్మించారు, వారు ఇద్దరూ అంతర్జాతీయ అథ్లెట్లు.
ఆ కాళ్లను చూడు - ఇప్పడి నుంచే అథ్లెట్ అవ్వడానికి తయారవుతున్నాడు!


వారి కారణంగా శ్రీశంకర్ అథ్లెటిక్స్ పట్ల అమితమైన ఆసక్తిని పెంచుకున్నాడు. అతను చాలా చిన్న వయస్సులో ఉన్నప్పుడు -
అతను పరుగెత్తడం చూడు! మన అబ్బాయికి అద్భుతమైన సామర్థ్యం ఉంది.
నువ్వు చెప్పింది నిజమే! మీరు ముందుగానే అతనికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించాలి.
తన తండ్రి కోచింగ్‌లో, శ్రీశంకర్ తన అథ్లెటిక్ నైపుణ్యాలను మెరుగుపర్చడం ప్రారంభించాడు.




*మలయాళంలో నాన్న అని అర్థం




* పదిహేను టాప్ ప్రీమియర్ ఇన్విటేషనల్ ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్ పోటీలతో కూడిన వార్షిక ఈవెంట్

# పుణ్యం పూంకావనం




*ఇండియన్ పోలీస్ సర్వీస్













*శబరిమల ఆలయం పంపా నది ఒడ్డున ఉంది

** శబరిమల స్వామి అయ్యప్ప యొక్క దివ్యమైన తోపు

^దక్షిణ భారతదేశంలో సుమారు 1,252 దేవాలయాలను నిర్వహించే స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ




*భక్తులను దేవుని పేరుతో కూడా పిలుస్తారు.

# రామ్ కుమార్ జోషి




* హిమాచల్ ప్రదేశ్ లో


1984లో, రామ్ పోస్ట్‌కార్డ్‌లపై మీనియేచర్ రైటింగ్ మీద ఆసక్తిని పెంచుకోవడం ప్రారంభించాడు.
నేను ఈ పోస్ట్‌కార్డ్‌లో ఈ మొత్తం పేజీని సూక్ష్మంగా వ్రాయగలనో లేదో చూద్దాం!
చిన్న చిన్న ఖాళీల్లో ఎక్కువ పదాలను అమర్చే ఛాలెంజ్‌లో రామ్ ఆనందాన్ని పొందాడు.
కాలం గడిచే కొద్దీ, అతను ప్రతి పోస్ట్‌కార్డ్‌లో మరిన్ని పదాలను సరిపోయేలా తన సామర్థ్యాన్ని విస్తరించాడు మరియు ఒక రోజు -
నేను ఈ పోస్ట్‌కార్డ్‌లో 3,00,000 పదాలను వ్రాయగలిగాను!
ఇది మీనియేచర్ రచయితగా అతని తొలి మైలురాళ్లలో ఒకటిగా నిలిచింది.
అతని రచన యొక్క అత్యంత ప్రశంసనీయమైన లక్షణం ఏమిటంటే, అతను దానిని కంటితో, భూతద్దం లేదా మరే ఇతర పరికరం సహాయం లేకుండా చేసాడు...
సర్, మీరు భూతద్దం లేకుండా ఎలా వ్రాయగలరు?
కేవలం ఒక సాధారణ పెన్ లేదా పెన్సిల్ ఉపయోగించి...
...దృష్టి మరియు క్రమశిక్షణతో కూడిన అభ్యాసంతో ప్రతిదీ సాధ్యమవుతుంది.
ఒకరోజు, అతను పోస్టల్ స్టాంపులపై నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరియు లాల్ బహదూర్ శాస్త్రి యొక్క చిన్న స్కెచ్‌లను రూపొందించాడు.
ఇంకా విశేషమేమిటంటే.. కేవలం 'రామ్' అనే పదాన్ని ఉపయోగించి ఈ స్కెచ్‌లు రూపొందించాడు.
అతను ఈ స్టాంపులపై నాయకుల జీవిత చరిత్రలను సంక్షిప్తంగా ఉంచగలిగాడు.


అప్పటి నుండి, రామ్ చాలా మంది ప్రముఖులు మరియు దేవతల యొక్క చిన్న స్కెచ్‌లను రూపొందించడం మొదలుపెట్టాడు
అతని స్కెచ్‌లు కొన్ని మిల్లీమీటర్ల వెడల్పు నుండి మూడు అడుగుల ఎత్తు వరకు ఉంటాయి.
రామ్ తన ప్రత్యేకమైన పనికి అనేక అవార్డులను గెలుచుకున్నాడు మరియు మన్ కీ బాత్‌లో ప్రస్తావన కూడా అందుకున్నాడు.
డిజిటల్ ప్రపంచంలో, రామ్ యొక్క తెలివిగల, స్వతంత్ర సాంకేతికత, కళాత్మక సామర్థ్యాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

# సాయిఖోమ్ సుర్చంద్ర సింగ్




*మణిపూర్ స్థానిక సమూహం


అప్పుడు
చాలా కాలం క్రితం, రాజుకు ఒక ముఖ్యమైన సందేశం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరినీ అప్రమత్తం చేయడానికి వారు ఈ డ్రమ్‌ని ఉపయోగించారు.
ఇప్పుడు ఇది సంతోషకరమైన రాగాలు మరియు నృత్యాలకు వాడే ఒక డ్రమ్. కదా అపా*?
దీని గురించి నీకు అంత బాగా ఎలా తెలుసు?
అపా మరియు మా అన్న చాలా కాలంగా ఈ డ్రమ్స్ తయారు చేస్తున్నారు. నేను కూడా వాటిని ఒక రోజు తయారు చేస్తాను.
సంవత్సరాలు గడిచేకొద్దీ, సుర్చంద్ర మీతీ పంగ్ తయారు చేయడంలో ప్రావీణ్యం సంపాదించాడు. 2005లో -
పగలు రాత్రి పని చేస్తున్నాం కానీ హస్తకళాకారుల సంఖ్య తగ్గిపోతోంది. భవిష్యత్తు మనకు అనిశ్చితంగా ఉంది.
ఇతరులకు కళను నేర్పడానికి మనం వర్క్‌షాప్‌లను నిర్వహించవచ్చు. ఇది కేవలం డోలు తయారు చేయడం మాత్రమే కాదు, సంప్రదాయాలను పరిరక్షించడం.
సుర్చంద్ర తన నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌కు వెళ్లాడు.
ఈ డ్రమ్స్ మన నృత్యాలకు ఆత్మ! మనం వాటిని మరచిపోలేము. సాంప్రదాయ డ్రమ్‌ని తయారు చేయడం ఎప్పుడైనా చూశారా?
అతను ఇతరులకు బోధిస్తూ డ్రమ్స్ తయారు చేయడం కొనసాగించాడు.
2019లో, సాయిఖోమ్ సుర్‌చంద్ర సింగ్ ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారానికి ఎంపికయ్యారు.
మేటి పంగ్ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను మేము గుర్తించాము. మీ పని విలువైనది.
उस्ताद बिस्मिल्ला युवा पुरस्कार
ఈ అవార్డు నాకే కాదు సాంప్రదాయ డ్రమ్ తయారీదారులందరికీ! మనమంతా కలిసి, మన వారసత్వాన్ని సజీవంగా ఉంచుదాము.

*తాతయ్య

# సంతోష్ సింగ్ నేగి




*ఉత్తరప్రదేశ్‌లోని ఒక ఊరు




*హిందీలో అన్నయ్య అని అర్థం

^ప్రభుత్వ సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫారమ్

# యూత్ ఫర్ పరివర్తన్




*నగరంలోని అపరిశుభ్రమైన భాగాలను గుర్తించడం, వాటిని శుభ్రం చేయడం, ఆపై వాటిని అందంగా తీర్చిదిద్దడం




* దక్షిణ మరియు పశ్చిమ బెంగళూరులో విస్తరించి ఉన్న ప్రాంతం

^హిందీలో మార్పు అని అర్థం


వైఎఫ్‌పీ రాబోయే డ్రైవ్‌ల గురించి ప్రచారం చేయడానికి ఫేస్బుక్ మరియు వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తుంది.
హే చూడు, మన ఏరియాలో ఈ నెల 25న డ్రైవ్ జరగబోతోంది. మనందరం దానికి వెళదాం!
తప్పకుండా!
ప్యాన్‌డమిక్ దాడి తరువాత, అవసరమైన అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకుంటూనే వైఎఫ్‌పీ వారి డ్రైవ్‌లను కొనసాగించింది...
... మరియు పేదవారికీ మాస్కులు, సబ్బులు, శానిటైజర్లు మరియు థర్మల్ గన్ థర్మామీటర్‌లను సరఫరా చేయడానికి టాస్క్‌ఫోర్స్ నిర్మించబడింది.
2014 నుండి, వైఎఫ్‌పీ 400కి పైగా బ్యూటిఫికేషన్ డ్రైవ్‌లను నిర్వహించింది మరియు రక్తదాన డ్రైవ్‌లు మరియు ట్రాఫిక్ అవగాహన ప్రచారాలు వంటి ఇతర కార్యక్రమాలను కూడా నిర్వహించింది.
నా ప్రేరణ యొక్క గొప్ప కారణం నా వాలంటీర్లు - వారు తమ ఆదివారాలలో ఎక్కువ భాగాన్ని పర్యావరణానికి ఉపయోగపడే పనులను చేస్తూ గడుపుతారు.
వైఎఫ్‌పీ వెనుకబడిన వారికి ఆరోగ్య సంరక్షణ మరియు విద్య సేవలను కూడా అందిస్తుంది.
మరింత మంది వ్యక్తులను బాధ్యతాయుతమైన పౌరులుగా మార్చడం మరియు ఇతర ఎన్‌జీఓలు ఇలాంటి డ్రైవ్‌లను నిర్వహించేలా ప్రేరేపించడం అమిత్ యొక్క ప్రయత్నం.
ప్రజలు బహిరంగ స్థలాలను తమ సొంత స్థలాలుగా భావించడం ప్రారంభించినప్పుడే నిజమైన మార్పు జరుగుతుంది - మీరు మార్పుకు సిద్ధంగా ఉన్నారా?


TOP COMPLANING
START ACTING

# మన్ కీ బాత్

## వాల్ 12

నేర్చుకోవడానికి అపరిమిత వనరులు ఉన్న ఈ కాలంలో, చాలా ప్రశ్నలకు సమాధానాలు సులభంగా తెలుసుకోవచ్చు. అయినప్పటికీ, చాలా మంది వ్యక్తులు తమ చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ సమాచారాన్ని ఉపయోగించరు.

మన్ కీ బాత్ యొక్క పన్నెండవ సంపుటం వారి జ్ఞానాన్ని మరియు ప్రయత్నాలను ఫలితాలుగా మార్చుకోవాలని నిశ్చయించుకున్న వ్యక్తుల కథలను చెబుతుంది.

స్వతహాగా వికలాంగులైన తర్వాత వికలాంగ పిల్లల కోసం సమగ్ర పాఠశాలను ప్రారంభించిన జావేద్ అహ్మద్ తక్ నుండి, నీటి కొరత సమస్యలను పరిష్కరించేందుకు మరియు వరదలను నివారించడానికి వర్షపు నీటి సంరక్షణపై తనకున్న జ్ఞానాన్ని ఉపయోగించిన ఉపాధ్యాయుడు సంతోష్ సింగ్ నేగి నుండి, తన స్వంత సమయం మరియు డబ్బుతో పర్యావరణ పరిరక్షణ గురించి బోధించే తరగతులలో వేలాది మొక్కలు నాటిన బస్ కండక్టర్ అయిన ఎం. యోగనాథన్ వరకు. ఈ వ్యక్తులు తమ అనుభవాలను మరియు జ్ఞానాన్ని తమ చుట్టూ ఉన్నప్రపంచం విజయవంతం అవడంలో సహాయం చేయడానికి ఉపయోగించారు.



₹99
www.amarchitrakatha.com
ISBN 978-93-6127-562-3